చెరువు సుందరీకరణ పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ నుంచి మొదటి విడతగా విడుదలైన రూ.56 లక్షల నిధులతో దరువు చెరువు సుందరీకరణ పనులను బుధవారం ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ మున్సిపాలిటీ ద్వారా చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా చేసి అహ్లాదకమైన వాతావరణంలో పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డివిఎస్ నారాయణరావు వైస్ చైర్మన్ మాణిక్యరావు, శివాలయం చైర్మన్ గొంట్ల మల్లికార్జున రంగనాయకుల రెడ్డి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

అర్హత ప్రామాణికం ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : అర్హత ప్రామాణికముగా ప్రతి ఇంట సంక్షేమ పథకాలను అందిస్తూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రగతి పథంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నడిపిస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని కనిగిరి శాసనసభ్యులు టిటిడి పాలక మండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని బొట్ల గూడూరు గ్రామంలో ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, రవి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి తదితర మండల నాయకులతో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఐటీఐ ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-ఒంగోలు : 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(బాలికలు)లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, సూయింగ్ టెక్నాలజీ ట్రేడ్‌లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12 నుండి 31 లోగా అభ్యర్థులు తమ సీటును రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే ఆగస్టు 1వ తేదీన ఆగస్టు 2వ తేదీన సర్టిఫికేట్ల ధృవీకరణ, అలాగే 3 వ తేదీ నుండి 4వ తేదీ వరకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అడ్మిషన్ల సమయంలో అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరుకా వాలన్నారు. మరిన్ని వివరాలకు 8977711292, 7799976888 సెల్ నంబర్లు సంప్రదించాలని కోరారు.

యువగళానికి యువకులు ముందుండాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : యువగళానికి యువకులు ముందుండాలని తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో టిడిపి జాతీయ నాయకులు నారా లోకేష్ తలపెట్టిన యువగలం పాదయాత్ర ఈ నెల 18న కనిగిరికి చేరుకోనున్నందున కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్రకు మండలం నుండి భారీ సంఖ్యలో యువతీ యువకులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు సంఘీభావంగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, పోకల పుల్లారెడ్డి, తుళ్లూరి మాలాద్రి, చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్రాన్ని రావణాకాష్టంగా మార్చిన వైసిపి ప్రభుత్వం అని సింగరాయకొండ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు రాజేష్ పేర్కొన్నారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా వైసిపి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని, వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల చేత ధర్నాలు దిష్టిబొమ్మలు తగలబెట్టించి వలంటీర్లపై ఒత్తిడి తేవడం ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకానికి నిదర్శనమని అన్నారు. వైసీపీ చేస్తున్న నీచమైన రాజకీయాలపై సింగరాయకొండ జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. ఇప్పటికైనా ప్రభుత్వ చేస్తున్న పనులపై పవన్ కళ్యాణ్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి తప్ప వ్యక్తిగత విషయాలపై మాట్లాడటం మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్, పొన్నాలూరి మండల అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయ కొండ మండల ఉపాధ్యక్షులు సయ్యద్ చాన్ భాష, అధికార ప్రతినిధి సంకే నాగరాజు, ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

నేడు కారుమంచిలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని కారుమంచిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడో రత్నజ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 రకాల సేవలు అందించనున్నట్లు తెలిపారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడో కోరారు.

ఎల్ఐసీ ఏజెంట్ కోటయ్య మృతి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని అరుంధతి నగర్‌కు చెందిన ఎల్ఐసి ఏజెంట్ జడకోటయ్య గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. మొదటినుంచి కోటయ్య గతంలో వరల్డ్ విజన్ సార్ట్స్ సంస్థల్లో పని చేస్తూ చివరగా ఎల్ఐసి ఏజెంట్గా పనిచేస్తున్న జడ కోటయ్య మృతి చెందడంతో వారి అభిమానులు బంధువులు స్నేహితులు శోక సముద్రంలో ఉన్నారు. ఆయన స్నేహితులు ప్రతి ఒక్కరిని మర్యాదగా పలకరిస్తారని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఆంధ్ర ప్రగతి బ్యాంక్ మేనేజర్ సిబ్బంది సందర్శించి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శుక్రవారం భూస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు.

ఏపీని అప్పుల ప్రదేశ్‌గా మార్చిన జగన్

సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి జాడలేదని అప్పులు మాత్రం ఆకాశానంటుతున్నాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ప్రదేశ్‌గా మార్చారని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు. గురువారం దర్శి చెంచయ్య భవన్లో సిపిఐ కనిగిరి మండలం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పేదలు మధ్యతరగతి ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖల్లో అవినీతి పెరిగిపోయింది అన్నారు. సిపిఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు నెలల జీతాలు చెల్లించాలంటే అప్పులు తీసుకుని రావాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఆఖరికి నవరత్న పథకాల కూడా అప్పులు చేయనిదే అమలు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. అప్పుల భారాలను పన్నులు అధిక ధరల రూపంలో రాష్ట్ర ప్రజలపై మోపేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం వివిధ రూపాల్లో విద్యుత్ చార్జీలు, ఆస్తి ,నీటి ,చెత్త పనులు భారీగా పెంచి ప్రజలపై గుడిబండ మోపిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు దాసోహం అంటే ఏపీ అధోగతి పాలవక తప్పదు అన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 13వ తేదీ ఒంగోలులో జరిగే కామ్రేడ్ గుజ్జుల ఎలమందరెడ్డి శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగు బస్సు యాత్ర ఆగస్టు 27న కనిగిరికి వస్తుందని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, వెంకటేశ్వర్లు, గుజ్జుల బాలిరెడ్డి, బ్యంగి సుబ్రహ్మణ్యం, తిరుపాలు, బాలకోటయ్య, ఇమామ్సేన్, పుల్లమ్మ, సునీత, మస్తాన్, నాయబ్ రసూల్, అశోక్, సామెల్, నాసర్, కిరణ్, మస్తాన్ పాల్గొన్నారు.

పోలీసుల సేవలు భేష్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు భేషుగ్గా ఉన్నాయి. మండలంలో శనివారం, ఆదివారాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేయడం లాంటి చర్యలతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడం. నిందితులకు శిక్షలు పడేలా చూడడం వంటి చర్యలకు ప్రజలు పోలీస్ సేవలను ప్రశంసిస్తున్నారు. ఎస్సై వై.శ్రీహరి మాట్లాడుతూ.. ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్ అందిస్తున్నామన్నారు. మహిళల భద్రత కోసం గ్రామాల్లో మహిళా పోలీసుల బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. మహిళల సమస్యల పరిష్కారానికి పోలీస్ స్టేషన్‌లో 'ఉమెన్ హెల్ప్ డెస్క్' ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిం చిన వారిపై చలాన్లు విధిస్తున్నా మన్నారు. నేరాల నియంత్రణకు ప్రధాన కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) విధానం ద్వారా మొబైల్స్ పోగొట్టు కున్న కేసులను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రికవరీ చేస్తున్నామని అన్నారు.

చంద్రన్న పాలనలోనే ఎస్సీ సోదరులకు భరోసా

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మండలంలోని సంజీవరాయుని పేట గ్రామానికి చెందిన ఎస్సి సోదరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. రాబోవు ఎన్నికల్లో ముత్తుముల అశోక్‌రెడ్డికి మద్దతుగా నిలిచి గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎస్సీ సోదరులకు తీవ్ర అన్యాయం చేసిందని,ఎస్సీ సోదరుల అభివృద్ధి కోసం నాడు తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే, అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం వాటిని ఎందుకు రద్దు చేసిందో సమాధానం చెప్పాలన్నారు.రాబోవు ఎన్నికల్లో ఎస్సి సోదరులు ఈ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని,చంద్రన్న పాలనలోనే ఎస్సి సోదరులకు భరోసా,సంక్షేమం సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో సంజీవరాయునిపేట గ్రామ ఎస్సి సోదరులు సందాల పెదబాబు, కొమ్మునూరి వీరయ్య,రమేష్,కపిల్, సీమోను, ప్రభాకర్, వల్పూరి యేసు రత్నం, దివాకర్,ఆమోసు,సందాల కాశయ్య, కొమ్మునూరి ఆనంద్, రవి, పుల్లయ్య, దేవపుత్రుడు, అబ్రహం, సవరం పరంధామం, పిచ్చి ఓబులు, దానేలు, రమేష్, అచ్చయ్య, ఓబులేసు, యర్రంపల్లి సింగరయ్య, సుందర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మండల టీడీపీ నాయకులు గంగసపల్లె శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ అమీర్,మాజీ ఎంపీటీసీ ఆవుల రాజయ్య,మండల ఉపాధ్యక్షులు షేక్ పీక్షావలి, ముత్యాలపాటి చెన్నరాయుడు, చాగం కోటిరెడ్డి, మోడీగారి ఎర్రన్న, గంగారపు నాగిరెడ్డి, వెంకట రమణారెడ్డి, శేఖర్ రెడ్డి,చాగం యలమందారెడ్డి,గంగసపల్లె వెంకట సుబ్బయ్య, షేక్ ఖాజావలి, బారెడ్డి కోటేశ్వరరెడ్డి, మోడీగారి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, బొమ్మినేని వెంకటేశ్వర్లు,పాముల మునెయ్య,శీలం జగన్ మోహన్‌రెడ్డి, సిరిగిరి శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల చేర్పులలో అలసత్వం వద్దు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని మీర్జా పేట, కలుజువ్వలపాడు గ్రామ పంచాయతీలలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాలు మార్కాపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ వాళ్లు తెలుగుదేశం పార్టీ వాళ్ల ఓట్లు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలుగుదేశం పార్టీప్రతి కార్యకర్త ఓట్ల చేర్పులలో జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ దౌర్జన్యాలకు, భూదందాలకు, కక్షలకు, కార్పన్యాలకు పాల్పడుతుందన్నారు, సామాన్య మానవుడు జీవించలేకపోతున్నాడు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ సంక్షేమ పథకాలు ప్రజా మోదంగా ఉన్నాయి అన్నారు. ఇంకా దసరాకు ప్రజలకు మేలు చేకూర్చే పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. ఘోర రోడ్డు ప్రమాదంలో పునర్జన్మ నెత్తిన నాకు మీ అందరికి సేవ చేసే భాగ్యం కల్పించిన భగవంతునికి, మీకు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి చరమ గీతంపాడి, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, యూనిట్ క్లస్టర్ కుందూరు కాశిరెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శి పుచ్చ నూతల గోపీనాథ్ చౌదరి, జి నరసింహారావు, స్పెషల్ వెంకటేశ్వర్లు, రాజారపు గురవయ్య, రాజారపు నారాయణ, గోలమారి శ్రీనివాస్ రెడ్డి, మేకలచ్చిరెడ్డి, తాను గుండాల వెంకటేశ్వర రెడ్డి, ఎక్కంటి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

శరవేగంగా హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరవేగంగా హిందూ స్మశాన వాటిక పనులకుశ్రీకారం చుట్టారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక హిందూ స్మశాన వాటికలో గత నెలలో అనగా జూన్ 20వ తేదీన ముళ్ళ పొదలను తొలగించి, మట్టితో చదును చేశారు. మరల నెల రోజులలోపే అనగా జూలై 13 వ తేదీన హిందూ స్మశాన వాటికలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన రూమును నిర్మించేందుకు భూమి పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మండల మాజీ అధ్యక్షులు స్వర్గీయ చిన్ని వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి రత్తమ్మ ఆర్థిక సహాయంతో బోర్వెల్ ఏపించడం జరిగింది. ఈ విధంగా దాతల సహకారంతో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమాలను మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కసెట్టి వెంకట బాబు నాయకత్వం వహించి శరవేగంగా కార్యక్రమాలను పూర్తి చేయాలన్న సంకల్పంతో. అనాది నుండి నేటి వరకు ఈ స్థలాన్ని పట్టించుకున్న నాథుడు లేరు. అలాంటి సమయంలో ఆర్యవైశ్యులు ముందుకు వచ్చి ఈ స్థలం దురాక్రమనలకు గురికాకుండా ఉండేందుకు వీరందరూ హిందువుల శ్రేయోభిలాషులుగా కలిసికట్టుగా చేస్తున్న అభివృద్ధి పనులను చూసి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజానికం హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఓరుగంటి పవన్ శర్మ, ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీ వేణుగోపాలస్వామి ట్రస్ట్ చైర్మన్ జవ్వాజి విజయభాస్కరరావు, గాదంశెట్టి శేషగిరిరావు, జవ్వాజి వెంకటేశ్వర్లు, జవ్వాజి జనార్దన్ రావు, నేరెళ్ల సుబ్బారావు, పోలేపల్లి జనార్దన్ రావు, వాగిచెర్ల మురళీకృష్ణ, నేరెళ్ల జనార్దన్ రావు, గర్రె మురళి, చెక్క బాల రంగం, చిన్న మన గొండ సుబ్రహ్మణ్యం, దోగి పర్తి మల్లికార్జునరావు, దోగి పర్తి హరిబాబు, సూరె పవన్ కుమార్, మంచి కంటి కుమారస్వామి, బల్లాని కృష్ణ, కుందురు చిన్న కాశిరెడ్డిలు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సముదాయాల సందర్శన

విశాలాంధ్ర-కంభం : కంభం హాజరత్ గూడెంలో గురువారం ఏపీ ఎంఐడి ప్రాజెక్టు అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, కంభం మండల ఉద్యాన శాఖ అధికారి దుత్తా శ్వేతా, మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలవారు, కలెక్షన్ సెంటర్‌లను సందర్శించారు. రైతు ఉత్పత్తి దారుల సంఘంలోని రైతులతో వారు మాట్లాడుతూ దలారి వ్యవస్థ లేకుండా చేయడమే ఈ రైతు ఉత్పత్తి దారుల సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తరువాత మామిడి తోటలను సందర్శించారు. జూన్ - జులైలో మామిడితో కొమ్మ కత్తిరింపులు, ఏవిధంగా చేసుకోవాలి అని రైతులకు వివరించారు. మామిడిలో కోత అనంతరం చేపట్టవలసిన కొమ్మ కత్తిరింపులు విధానం, ఎరువుల యాజమాన్యం, బోర్డోపేస్ట్ వాడకం, పచ్చిరొట్ట పైర్లు వేయడం. వంటి విషయాల గురించి రైతులతో మాట్లాడారు, గుబురుగా పెరిగిన చెట్లలో సూర్య రష్మీ, గాలి చెట్టు లోపలికి ప్రసరించేలా తలపై కొమ్మలను మరియు తూర్పు, పడమర దిక్కుల వైపు ఉన్న కొమ్మలను ఎండు పుల్లలను, చీడపీడలు ఆశించిన కొమ్మలను కత్తిరించి తొలిగించి కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రామ్స్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. మండలంలోని షేడ్ నెట్ నర్సరీలను సందర్శించారు. రైతులకు మొక్కలు అమ్మే సమయంలో వారికి తప్పని సరిగా రశీదులు ఇవ్వాలని అన్నారు. సంభంధిత రిజిస్టర్‌లను, రశీదులను చూసారు.

ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఉపా చట్టాన్ని రద్దు చేయాలని విజయవాడ లో జరుగనున్న " మహాధర్నా " ను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 'కరపత్రాల' ఆవిష్కరణ జరిగింది. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట గురువారం 'మంచి పుస్తకం వద్ద" ఈ కార్యక్రమం నిర్వహించారు.. ప్రజల, ఆశలు, ఆకాంక్షలు, హక్కులు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను నిలువునా ధ్వంసం చేసే " ఊపా చట్టాన్ని" రద్దు చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 15 న విజయవాడ లో జరుగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు.. ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, ప్రజా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు జంగాల కోటి,పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, కెయస్ పీ యస్ జిల్లా నాయకులు మేడికొండ జార్జి, ఐఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం. విప్లవ యువజన సంఘం రాష్ట్ర నాయకులు బీరం సుబ్బారావు, ఓ.పి.డి.ఆర్.జిల్లా అధ్యక్షులు ఎ.ఎల్ ప్రసాద్,రామ మోహన రెడ్డి, జనార్ధన్, వెంకట స్వామి పాల్గొన్నారు.

ఎన్ఆర్‌జిఎస్ రికార్డుల తనిఖీకి నిరాకరణ

విశాలాంధ్ర-అర్ధవీడు : సమాచార హక్కుచట్టం ప్రకారం కోరిన రికార్డుల తనిఖీకి స్థానిక ఇంచార్జి ఏపీఓ నిరాకరించినట్లు కౌన్సిల్ ఫర్ సిటిజన్స్ రైట్స్ సంస్థ ఆరోపించింది. మండలంలోని గన్నేపల్లి గ్రామ పంచాయితీకి చెందిన పంచాయితీ రికార్డులు, ఎన్ఆర్‌జి ఎస్ రికార్డులు స్వీయ తనిఖీ కోసం సిసిఆర్ సమస్త సభ్యులు వీరణాల గోపాల కృష్ణ సమాచార హక్కు చట్టం ద్వారా కోరి వున్నారు. ఈ మేరకు ఇంచార్జి ఈఓపిఆర్‌డి ఆంజనేయులు బుద, గురువారాల్లో తనిఖీ కోసం పంచాయతీ రికార్డులను సిసిఆర్ సభ్యుల ముందు ఉంచారు. ఎన్ఆర్‌జిఎస్ రికార్డులు చూపగ పొగా ఏపీఓ దురుసుగా ప్రవర్తించారని సిసిఆర్ సభ్యులు ఆరోపించారు. ఈ తనిఖీలో సిసిఆర్ రాష్ట్ర కార్యదర్శి బి చరణ్ కాంత్, సహాయ కార్యదర్శి జి దేవరాజు, వి రవీంద్ర బాబు, వి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్ తగిలి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : విద్యుత్ వైర్ తగిలి మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. మండలంలోని కవలకుంట గ్రామంలో మద్దుల చిన్న వెంకటరెడ్డి (41) తన ఇంటి వద్ద ఉన్న మంచినీటి బోరు వైర్లు తగిలించే క్రమంలో ప్రమాదవశాత్తు చేతి మీద పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన పరిశీలించి స్థలాన్ని ఎస్ఐ వై శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీఎస్ రావుకు నివాళులు

విశాలాంధ్ర-కనిగిరి : చైతన్య విద్యాసంస్థల అధినేత బిఎస్ రావు అకాల మరణాన్ని చిందిస్తూ గురువారం కనిగిరి శ్రీ చైతన్య విద్యా సంస్థల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులర్పించారు. చైతన్య ప్రిన్సిపాల్ హనీస్ భాను ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మౌనం పాటించి బిఎస్ రావు ఆత్మకు శాంతి కలగాలని కోరారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ద్వారా లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఉన్నత శిఖరాలను అందించిన ఘనత విద్యాసంస్థల అధినేత బిఎస్ రావుకి ఘనత దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ రవి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ షేక్ మునీర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకంలో డిగ్రీ చదివిన వారికి నష్టం

విశాలాంధ్ర-ఒంగోలు : ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకంలో ఇంటర్ చదివిన వారికంటే డిగ్రీ చదివిన అభ్యర్థులకు ఎక్కువ నష్టం జరుగుతుందని పిటీ అభ్యర్థి టి అంజమ్మ వాపోయారు. గురువారం ఆమె కలెక్టరేట్‌లోని డిఇఓకు వినతి పత్రం అందజేశారు. అంజమ్మ మాట్లాడుతూ 27మే 2023న కెజివిబి పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో ఉపాధ్యాయుల నియామకం కోసం ఎస్‌పిడిఓ ఆఫీస్ విజయవాడ వారు జారీ చేశారన్నారు. అందులో రకరకాల పోస్టులకు సంబంధించిన అర్హతలను తెలిపారన్నారు. ఇందులో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు ఇచ్చిన వెయిటేజ్ మార్కులలో ఇంటర్ తర్వాత చదివిన అండర్ గ్రాడ్యుయేషన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారికి 32 పాయింట్లు, డిగ్రీ తర్వాత చదివిన బ్యాచులర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు వెయిటేజ్ మార్కులు కేవలం 10 మాత్రం ఇస్తున్నారన్నారు. బేసిక్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులకు జనరల్ క్వాలిఫికేషన్ డిఎస్సీలో కూడా యుజిడిపిఇ లేక బిపిఇడి జరుగుతుందన్నారు. ఈ నోటిఫికేషన్‌లో ఇంటర్ క్వాలిఫికేషన్ వాళ్లకు 32 పాయింట్లు, డిగ్రీ క్వాలిఫికేషన్ వారికి 10 పాయింట్లు ఇవ్వటం వలన డిగ్రీ చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

అగ్రిటెస్ట్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్ట్ ల్యాబ్‌ను శాసన సభ్యులు అన్నా వెంకట రాంబాబు గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల యొక్క నాణ్యతను రైతులు వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్ట్ ల్యాబ్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన అన్నారు.నాబార్డ్ ఆర్.కే.వి.వై నిధులతో రూ.68.03 లక్షలతో వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్ట్ ల్యాబ్‌ను పశ్చిమ ప్రాంతమైన గిద్దలూరులో నిర్మించడం నియోజకవర్గం రైతులకు శుభపరిణామం అన్నారు.రైతుల శ్రేయస్సును కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రస్తుతం రైతుల కోసం ఆయా గ్రామాల పరిధిలోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా తాము పండించిన పంటలకు సలహాలు, సూచనలు, ఎరువులు, పురుగుమందులు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని రైతులు తాము కోరుకున్న విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల యొక్క నాణ్యతను పరిశీలించుకొని, నాణ్యమైన విత్తనాలను విత్తుకొని మంచి దిగుబడి ఇచ్చే పంటలను పండించుకోవచ్చని ఆయన సూచించారు. ఎమ్మెల్యే అన్నాను కాంట్రాక్టర్, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ముందుగా దివంగత మహానేత వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే అన్నా పరిశోధన కేంద్రాన్ని పరిశీలించి రైతులకు అందించే సేవలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, జడ్పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, చైర్మన్ కోటా నరసింహులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

జి.డబ్ల్యు.ఒ.పి 4/2023

ఐత్తుల మాధవి - పిటీషనరు

వర్సెస్

నిల్ - రెస్పాండెంట్లు

పై నెంబరు జిడబ్ల్యుఓపి పిటీషనరు మైనరు వార్డులు అయిన **ఐత్తుల వెంకటప్రసన్న లక్ష్మి మరియు ఐత్తుల అనురాధలకు** గార్డియన్‌గా నియమించి పై నెంబరు జీడబ్లుఓపిలోని మైనర్ల ఆస్తులను మైనరు వార్డులు అయిన **ఐత్తుల వెంకట ప్రసన్నలక్ష్మి మరియు ఐత్తుల అనురాధల** చదువుకోసం మరియు వారి భవిష్యత్తు కోసం పిటీషను షెడ్యూల్ దాఖలు ఆస్తిని అమ్ముటకు అనుమతి కోరుతూ పిటీషనరు పై నెంబరు జీడబ్ల్యుఓపిని దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైన ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు నందు **27-07-2023వ** తేదీన మీరు స్వయంగా కాని లేదా మీరు వకీలు ద్వారా గాని హాజరై తెలుపుకొనగలరు

వాయిదా **27-07-2023**

(కోర్టువారి ఉత్తర్వులతో)

ఎం. సత్యనారాయణ, బి.ఎ., బి.ఎల్, అడ్వకేట్, మార్కాపురం, ప్రకాశం జిల్లా

ఆక్రమణదారుల నుంచి కాపాడండి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గనివానిపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో గల 59 60 61 69 88 89 సర్వే నెంబర్లలో గల కొండ పశువుల పోరంబోకు బీడు భూములను గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని గ్రామ సర్పంచ్ పాలూరి లక్ష్మీ సాంబ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు గురువారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రసాద్‌రావుకి వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్ల తరబడి నుంచి ఈ భూములలో పశువులను మేకలను గొర్రెలను మేపుకుంటున్నామని ఆ భూములను కొందరు ఆక్రమించుకోవడంతో పశువులను జీవాలను మేపుకునేందుకు ఇబ్బందిగా మారిందని ఆ భూముల ఆక్రమణదారుల విడిపించి ఆ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన పి వెంకటేశ్వర్లు, ముప్పా రోశయ్య, ఎం రమణయ్య, ఎం నాగయ్య, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

వెంగమాంబ అమ్మవారిని దర్శించుకున్న దారపనేని

విశాలాంధ్ర-పామూరు : శోభకృత్ నామ సంవత్సరం ఆషాడ మాసం మత త్రయ ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లా నరవాడ గ్రామంలో వెలసి ఉన్న జగన్మాత శ్రీ శ్రీ శ్రీ వెంగమాంబ అమ్మవారి నెలపొంగళ్ళ సందర్భంగా గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపదేని చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెలపొంగళ్ళ సందర్భంగా దేశం నలు మూలల నుండి భక్తులు విరివిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పొంగళ్ళతో నైవేద్యం సమర్పించుకున్నారు. వెంగమాంబ తల్లి భక్తుల పాలిట కొంగుబంగారమని, కోరికలు తీర్చే కల్పవల్లి అని, అమ్మవారి పేరుతో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో వ్యాపార సంస్థలు దేదీప్యమానంగా అభివృద్ధి చెందుతున్నాయని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. వరికుంటపాడు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు పావులూరి మాల కొండయ్య కుటుంబ సభ్యులు, మందలపు అబ్బయ్య కుటుంబ సభ్యులు, గుంటుపల్లి నాగభూషణం కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

సాయిబాబా సన్నిధిలో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : శోభకృత్ నామ సంవత్సరం ఆషాడమాసం గ్రీష్మ రుతువు ఉత్తరాయణం మతత్రయ ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకుని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ గురువారం శ్రీ షిరిడి సాయినాథుని దర్శించుకున్నారు. సాయిబాబా దర్శనం వలన శ్రద్ధ, సబూరి లభిస్తాయని, పుణ్య ఫలాలకు మార్గం సుగమం అవుతుందని, బాబా హారతి వలన దోషాలు తొలగిపోయి దేహానికి స్వచ్ఛమైన, నిర్మలమైన కాంతి ఉత్పన్నమవుతుందని ప్రతి ఒక్కరూ గురువారం బాబా దర్శనం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని పేర్కొన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి

హౌసింగ్ డీఈ నిరీక్షణ రావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : నిర్దేశించిన గృహ నిర్మాణ లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయించేందుకు సిబ్బంది కృషి చేయాలని హౌసింగ్ దర్శి డివిజన్ డిఈ డి నిరీక్షణ రావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం హౌసింగ్ సిబ్బంది సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. డి ఈ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలలో భాగంగా మండలంలోని గ్రామాలలో జూలై చివరి నాటికి గృహాలను పూర్తి చేయాలన్నారు. వాటితోపాటు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న గృహాలకు బిల్లులు చెల్లించడం జరుగుతుంది అన్నారు. అధికారులు సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా లబ్దిదారులచే ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు హౌసింగ్ ఏఈ సిహెచ్ హనుమంతరావు, వర్క్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేల సాగుసాయం ఇవ్వాలి

ఏపీ రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : తెలంగాణ ప్రభుత్వ తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఎకరాకు 10వెల రూపాయల సాగు సాయం అందించాలని ఏపీ రైతు సంఘం ఎర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు రెవిన్యూ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి జి వి గురునాథ ఆధ్వర్యంలో పలు డిమాండ్లపై తహసీల్దార్ దాసుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రంలో ప్రతి రైతు2.45లక్షల రూపాయల ఋణభారంతో ఉన్నారని, దేశంలో ఆత్మహత్యల్లో రాష్ట్రం 3వ స్థానంలో ఉందని, వీరిలో అత్యధికులు పేద కౌలురైతులేనన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు ఆశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. కనీస మద్దతు ధరలకు కూడా రైతులు తమఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారన్నారు. ప్రతి రైతుకు 10 వేల రూపాయల సాగు సాయం అందించాలని, రెండు ఎకరాలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు 20 వేల పీట్టుబడి సాయం అందించాలన్నారు.డాక్టర్ స్వామినాథన్ సిపార్సుల మేరకు అమలు చేయాలన్నారు. రైతు,కౌలు రైతులకు అన్ని రకాల పంట రుణాలను రెండులక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమన చట్టాలను తేవాలన్నారు. పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్నిరకాల విత్తనాలు,పురుగుమందులు, ఎరువులు, ఉపకరణా లను 90 శాతం సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పై బడిన రైతు,కౌలు రైతు లకు ప్రతి నెలా 5వేల రూపాయల పింఛన్ అందించాలని, వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను విరమించుకోవాలని, ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్ గౌరవ అధ్యక్షులు టి సి చెన్నయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఈ క్రాప్ నమోదు శాస్త్రీయంగా లేదని, ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క పంటను కేటాయిం చారన్నారు. ప్రతిమండలంలో పత్తి, మిర్చి,కంది పంటలను సాగు చేస్తున్నారన్నారు. మండలంలో పత్తి, వరికి పరిహారం ఇచ్చారని, ఈ మండలంలో వరి ఒక్క ఎకరం కూడా లేదన్నారు. మిర్చి,కంది,పత్తి పంటలను ఈ క్రాప్ నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజక గౌరవాధ్యక్షులు టి.సిహెచ్ చెన్నయ్య, నియోజకవర్గ కార్యదర్శి బాణాల.రామయ్య, సిపిఐ మండల కార్యదర్శి జి.విగురునాదం నాయకులు పారా నారాయణ సత్య నారాయణ గుంటూరు శ్రీనివాసచారి కోటిరెడ్డి కుదంపల్లి. పుల్లలచెరువు. ఉమ్మడివరం. రైతులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో అభివృద్ధికి ఆమడదూరం

- మొన్నటి వరకు విద్యుత్ దీపాలు లేక అంధకారంలో
- వర్షం పడితే నడవడానికి కూడా చేతకాని రోడ్లు
- ఇప్పుడు మరమ్మతులకు గురైన బోరు, పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణ సమీపంలోని మెయిన్ రోడ్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో ఉన్న నీటి బోరు మరమ్మతులకు గురై నెల రోజులకు పైగా అవుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీలో ఇళ్ల నిర్మాణం చేసుకున్న లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల రోజులకు పైగా అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోలేదని స్థానికంగా ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో చాలా మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేయడం ఆపేశారు. అతి కొద్దిగా మంది ఇంటి నిర్మాణాలు చేసుకునేందుకు నీటి కోసం ఒక్కొక్క ట్యాంకరు 1500 రూపా యలు పెట్టి నీటిని కొనుగోలు చేస్తున్నామని అంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకొని నీటి బోరుకు మరమ్మతులు చేయించి జగనన్న కాలనీలో ఇబ్బం దులు ఎదుర్కొంటున్న ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు ఇప్పట్లో పూర్తి అయ్యే అవకాశం లేదని లబ్ధిదారులు అన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమంతునిపాడు మండల పరిధిలోని దొడ్డిచింతల గ్రామంలో వైసీపీకి ఎదురు దెబ్బ తగిలింది. ఈ సందర్భంగా దొడ్డి చింతల గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ బ్రహ్మారెడ్డి, కోటపాటి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 250 కుటుంబాలు టీడీపీ పార్టీలోకి చేరడం జరిగింది. వారందరికీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు ఆ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి టీడీపీ మండల నాయకులు ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై విరక్తి చెంది మా గ్రామ ప్రజలందరూ కలిసి టీడీపీ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, రఘునాథ్ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య,బ్రహ్మాంగౌడ్, ముప్పా రంగసాయి,గంగిరెడ్డి రమేష్ రెడ్డి,గాయం కృష్ణారెడ్డి, కూడలి రోశయ్య,కూడలి దశరథ,బాల నారాయణ, యలనాటి చిన్న కోటయ్య,ఎస్సీ సెల్ నాయకులు బలసాని కోటయ్య,మాసిపోగు ఎర్రయ్య, దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మల్లెల తిరుపతయ్య, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌కి స్టేషనరీ అందించిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అమెరికాలో సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్న జిల్లాకి వచ్చిన మజ్జిగ శ్రీ హర్ష జిజిహెచ్‌లో సౌకర్యాలు, వివిధ విభాగాలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఒంగోలులో ఇలాంటి ఆసుపత్రి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్న విషయం తెలియదని, కోవిడ్ సమయంలో చేసిన సేవల నేపథ్యంలో ఆసుపత్రిని చూడటానికి వచ్చానని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ హర్ష జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ మరియు అర్ఎంఓ డాక్టర్ చైతన్య వర్మలని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరమైన స్టేషనరీ సామాగ్రిని ఆయన అందించారు. అమెరికాలో 5 గంటల తరువాత సాధారణ వైద్య సేవలు అందు బాటులో వుండవని, ఎమర్జెన్సీ సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయని కానీ ఇక్కడ 24 గంటలు వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. ఐసీయూ, ఎన్ఐసియు, ఎంఆర్ఓ, సిటీస్కాన్ లాంటి సేవలు కార్పొరేట్ ఆసుపత్రికి స్థాయిలో వున్నాయని తెలిపారు. 40 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే అమెరికాలో ఆసుపత్రులు వుంటాయని, కానీ ఇక్కడ కిలో మీటర్ల పరిధిలో వైద్య సేవలు విస్తృతం అయ్యాయని శ్రీ హర్ష తెలిపారు. జిజిహెచ్‌కి స్టేషనరీ అందించి, భవిష్యత్తులో అవసరమైన సాయం అందించేందుకు ముందుకు వచ్చిన శ్రీ హర్షను సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య వర్మలు అభినందించారు.

గుండ్లకమ్మ గేట్లు మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర-మద్దిపాడు : గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మరమ్మతులు చేయాలని, కాలువల్లో పూడికలు తీసి నీళ్లు చివరి భూములకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదిన ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు కోరారు. ఈ మేరకు మండల కేంద్రమైన శ్రీ నటరాజ కళాకేంద్ర ఆవరణలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబర్లో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు దెబ్బతిని నీళ్లు బయటకు వెళ్లిపోతున్నాయి, కానీ ప్రభుత్వం ఇప్పటికీ మరమ్మతులు చేపట్టలేదన్నారు. వాటిని మరమ్మతులు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆందోళన చేయడంతో మంత్రులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చారే తప్పా దానిని పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికీ నీళ్లు వృధాగా కిందకు వెళ్తూనే ఉన్నాయన్నారు. నిరుపయోగంగా ప్రాజెక్టు ఉంచడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 12 టిఎంసిల నీళ్లను ఉపయోగించుకుని 80 వేల ఎకరాలు సాగవుతుందని, నీళ్లు కిందకు వెళ్తుండటంతో సాగు ప్రశ్నర్ధకం అవుతుం దన్నారు. 200 క్యూసెక్కుల నీళ్లు పారాల్సి ఉండగా 100 క్యూసెక్కులు కూడా పోవడం లేదని, కాలువ చివరి భూములకు నీరు చేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు, నాయకులు వెంకట్రామిరెడ్డి, సంజీవరావు పాల్గొన్నారు.

26న రైతు సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సింగరాయకొండ : రైతాంగానికి తీవ్ర హాని కల్గించే మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను, విద్యుత్తును ప్రైవేటీకరించే ఎలక్ట్రిసిటీ బిల్లు 2020ని రద్దు చేయాలని రైతాంగం సంవత్సరం రోజులు రైతన్నలు పోరాట ఫలితంగా మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుందని, రైతులకు మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 25వ తేదీన ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ లోసంయుక్త కిసాన్ మోర్చా (యస్‌కెయం) ఆధ్వర్యంలో జరుగు రైతు సదస్సును జయప్రదం చేయాలని అఖిలభారత రైతు-కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కే, నాంచార్లు, జిల్లా కార్యదర్శి ఎన్ నాగరాజు రైతులు,రైతు కూలీలకు పిలుపునిచ్చారు, గురువారం సింగరాయకొండ మండల కేంద్రంలోని కామ్రేడ్ దేవినేని మల్లికార్జున్, బాలిరెడ్డిల స్థూపం వద్ద రైతు సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. కామ్రేడ్ కే నాంచార్లు, కామ్రేడ్ నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు చట్టబద్ధత కల్పించాలని, పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి కనీసం మద్దతు ధర నిర్ణయించాలని, విద్యుత్తును ప్రైవేటీకరించే "ఎలక్ట్రిసిటీ బిల్లు 2020"ను రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్లు బిగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో చనిపోయిన 750 మంది రైతు కుటుంబాలను ఆదుకోవాలని, తదితర డిమాండ్లను మోడీ ప్రభుత్వం పరిష్కరించకపోతే 2024 జనవరి 26న దేశ రాజధాని ఢిల్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అఖిల భారత రైతు- కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే, హనుమంతరావు, జిల్లా కోశాధికారివై, చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కొక్కిల గడ్డ వెంకట్ నారాయణ, ఎం, చక్రవర్తి, వై,బాబురావు, కామ్రేడ్ ఆర్ మోహన్ పాల్గొన్నారు.

వైసీపీ నేత థామస్ గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వాగుమడుగు పంచాయతీలో గల బోడపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బూదాల థామస్ 52 గురువారం గుండెపోటుతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. తామస్ ప్రస్తుతం మండల వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు ఈయనకు భార్య కుమారుడు ఇరువురు కుమార్తెలు ఉన్నారు. థామస్ మరణ వార్త తెలుసుకున్న కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి గ్రామానికి చేరుకొని థామస్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో వాగుమడుగు సర్పంచ్ బోదాల కమలాకర్ రావు, ఎంపీపీ మురళీకృష్ణ, వైసీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు సిహెచ్ కోటేశ్వరరావు, వైకాపా నాయకులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, పాలూరు వెంకటేశ్వర్లు, బాలయ్య ఉన్నారు.

చిరుధాన్యాలను స్వీకరించుట సంపూర్ణ ఆరోగ్యానికి బాసట

విశాలాంధ్ర-తాళ్లూరు : చిరుధాన్యాలను ఆహారంగా స్వీకరించుట సంపూర్ణ ఆరోగ్యానికి బాసటగా నిలుస్తుందని మండల వ్యవసాయాధికారి బి ప్రసాదరావు అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయాధికారి బి ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు తాము తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఒక పూట ఆహారంగా తీసుకున్నట్లయితే అది మన ఆయుష్షును పెంచుతూ, జీవనశైలిలో వ్యాధి లేని జీవితాన్ని ప్రసాదిస్తుందని ఆయన అన్నారు. కొర్రలు వాడడం వల్ల మధుమేహం దూరం అవుతుందని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత న్యూ డీల్స్ వద్దు మిల్లెట్స్ ముద్దు, పానీ పూరి వద్దు మిల్లెట్ పూరి ముద్దు అని నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్ పి నాగిరెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, పి కృష్ణారెడ్డి, పి జలిదేవి, ఎస్.కె ఖాజావలి, గ్రామ వ్యవసాయ సహాయకులు సుమ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బూచేపల్లి కమలాకర్‌కి నివాళులు

విశాలాంధ్ర-కనిగిరి : జిల్లా జడ్పిటిసి సంఘం ఉపాధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డి గురువారం చీమకుర్తిలో జరిగిన బూచేపల్లి కమలాకర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు. కస్తూరిరెడ్డి మాట్లాడుతూ బూచేపల్లి కమలాకర్ తెలుగు సినిమా హీరోగా నటించిన సినిమాలన్నీ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు. బూచేపల్లి కమలాకర్ స్వచ్ఛంద సేవా సంస్థతో పేదలను సాయం చేసే పనులు చేయటం హర్షించే విషయం అన్నారు.

కమలాకర్‌రెడ్డి వర్ధంతికి తరలిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్వర్గీయ సినీ హీరో బూచేపల్లి కమలాకర్‌రెడ్డి పదవ వర్ధంతికి మండలంలోని పలు గ్రామాల నుండి వైసిపి నాయకులు కార్యకర్తలు బూచేపల్లి అభిమానులు పాల్గొని బూచేపల్లి కమలాకర్ రెడ్డి స్మృతి వనం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం కంటి వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తాతపూడి తాతపూడి మోజెస్ రత్నం రాజు, మండల యూత్ అధ్యక్షులు ఇరుగుల కొండారెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు అబ్బినీ అంజిరెడ్డి, వైసీపీ మండల యువ నాయకులు మందలపు అశోక్, నాయుడుపాలెం సర్పంచ్ గొర్రె శ్రీదేవి రాముడు, పుచ్చ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

సంవత్సరకాలం పని కల్పించేదే పట్టు పరిశ్రమ

విశాలాంధ్ర-తాళ్లూరు : సంవత్సర కాలమంతా రైతులకు, కూలీలకు పని కల్పించేదే పట్టు పరిశ్రమ అని ప్రకాశం జిల్లా పట్టు పరిశ్రమ అధికారి డాక్టర్ పి సుజయ్ కుమార్ అన్నారు. పట్టు పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గురువారం పట్టు పరిశ్రమపై రైతులకు అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పట్టు పరిశ్రమ అధికారి సుజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఒక పర్యాయం వ్యవసాయ భూమిలో మల్బరీ సాగు చేసినట్లయితే అది పది సంవత్సరాల వరకు పంటను అందిస్తూ రైతులకు మేలు కలిగిస్తుందని అన్నారు. పట్టు పరిశ్రమలో పట్టుపురుగుల పెంపకం వాటిపై జాగ్రత్తలు పాటించినట్లయితే మంచి లాభాలు పొందవచ్చని ఆయన తెలిపారు. పట్టు పరిశ్రమంలో చాకి పురుగుల పాత్ర ఎక్కువగా ఉందని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్ రావు అన్నారు. పట్టు పరిశ్రమ ప్రారంభించే సమయంలో రైతులకు ఎకరా మల్బరీ సాగుకు 10, 500 రూపాయలు, రీడింగ్ గది నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు, స్టాండులకు 34,125, పరికరాలకు, ఇతర వస్తువుల కొనుగోలు కూడా ప్రోత్సకాలు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమకు సంబం ధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అంజిరెడ్డి, ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్, సుమ, ప్రకృతి సాగు మండల ఇంచార్జ్ పి.నరసింహులు, ఐసిఆర్పి నరేష్ పాల్గొన్నారు.

కంభంలో ట్రాఫిక్ సమస్య తీరదా?

విశాలాంధ్ర-కంభం : కంభంలోని మెయిన్ బజార్లో భారీ వాహనాలు రావడం వలన ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం, గంటలతరబడి నిలబడాల్సిందే, భారీ వాహనం వెనుక చాలా వాహనాలు వేచి ఉండాల్సిందే, ఇక స్కూల్ వ్యాన్లు ఐతే ఇంతే సంగతులు విద్యార్థినులకు విద్యార్థులకు స్కూళ్లలో పంతుల చివాట్లు జరిమానాలు, ఉద్యోగస్తులు, అత్యవసర పరిస్థితి వాళ్ళు, కూలి పనులకు వెళ్ళు వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని సార్లు పత్రికలలో ప్రచురించిన లాభం లేదు. ట్రాఫిక్ వలన ఇన్ని సమస్యలు అధికారులకు పట్టవా, ఇకనైనా సంబంధించిన అధికారులు శాశ్వత పరిష్కారం మార్గం చూడాలన్నారు.

సచివాలయానికి ప్రింటర్ బహూకరణ

విశాలాంధ్ర-పామూరు : దూబగుంట సచివాలయ ఒనకు సర్పంచ్ కందుల శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసులు రెడ్డిలు 25 వేల రూపాయల విలువ గలిగే ప్రింటర్‌ను ఈఓ ఆర్‌డి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో సచివాలయ సిబ్బందికి అందజేశారు. బుక్కాపురం, కాటంవారిపల్లి, వెంకటాపురం, కొత్తపల్లి ప్రజలు జిరాక్స్ కోసం పామూరు వెళ్లాల్సి వస్తుంది. ఇబ్బందులను గమనించిన సర్పంచ్ కందుల శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసులురెడ్డిలు సచివాలయంలో అందుబాటులో ప్రజలకు ఉండే విధముగా ప్రింటర్‌ను బహూకరించినందుకు ప్రజలు అభినందనలు తెలిపారు.

యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం సీఎం జగన్మోహన్‌రెడ్డి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగడుతూ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరంజనేయ స్వామి, మరియు స్థానిక నాయకులతో కలిసి పొన్నలూరు మండలంలో నారా లోకేష్ పాదయాత్ర జరిగే రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ భవిష్యత్తు తారలు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర యువతను, ప్రజలను చైతన్య పరుస్తూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పటిన యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్ర ఆదివారం (16 వ తేదీ) సాయంత్రం పొన్నలూరు మండలం మాలపాడులోకి ప్రేవేసిస్తుం దన్నారు. (17వ తేది) సోమవారం మాలపాడు నుంచి తిమ్మపాలెం, అంకిరెడ్డిపాలెం మీదుగా చెరువుకొమ్ము పాలెం వరకు ఉంటుం దన్నారు. (18వ తేదీ) మంగళవారం చెరువుకొమ్ము పాలెం దగ్గర నుంచి ప్రారంభమై కె. అగ్రహారం గ్రామంలో సాయంత్రం బహిరంగ సభ ఉంటుం దన్నారు. కొండపి ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులకు సూచించారు. మజ్జిగ, మంచినీళ్లు దారి పొడవునా ప్రజలకు అందించాలని కోరారు. నూతన జిల్లా గా ఏర్పడ్డ ప్రకాశం జిల్లాలోకి యువగళం పాదయాత్ర మొదటగా రావడం మన నియోజకవర్గ ప్రజల అదృష్టం అనిఅన్నారు. మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబ శివరావు తోపాటు అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరయ్యారు.